# నేను పక్కా లోకల్

- కాంగ్రెస్, బీజేపీ నాయకులు టూరిస్టులు
- హస్తం పార్టీని నమ్మి దశాబ్దాలపాటు గోసపడ్డాం
- మళ్లీ సమస్యలు కొనితెచ్చుకోవడం అవసరమా..?
- శివనగర్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేశా
- నన్ను భారీ మెజార్టీతో గెలిపించండి
- వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ విజ్ఞప్తి
- బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు



ఖిలావరంగల్: కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ఖిలావరంగల్, నవంబర్ 14: 'నేను పక్కా లోకల్. కాంగ్రెస్, బీజేపీ నాయకులు వరంగల్ తూర్పు నియోజకవర్గానికి వచ్చి వెళ్లే టూరిస్టులు' అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ ఆధ్వర్యంలో మంగళవారం శివనగర్ నాలుగు జెండాల వద్ద ఏర్పాటు చేసిన చేరికల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక యువకులు ఆయనకు గజమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నన్నపునేని మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు వంచనగిరి నుంచి, బీజేపీ నాయకులు వర్ధన్నపేట నుంచి వచ్చి వెళ్తున్నారే తప్ప ప్రజల బాగోగులను ఎన్నడూ పట్టించుకోలేదని విమర్శించారు. తాను స్థానికంగా ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నట్లు చెప్పారు. దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్మి గోసపడ్డామని గుర్తుచేశారు. మళ్లీ ఆ పార్టీకి పట్టం కట్టి సమస్యలు కొనితెచ్చుకోవడం అవసరమా..? ప్రజలు ఆలోచించాలని కోరారు.

**రూ. 43 కోట్లతో అండర్ గ్రౌండ్ డక్ట్ నిర్మాణం**

తనకు రాజకీయ జీవితాన్నిచ్చిన శివనగర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని నన్నపునేని చెప్పారు. శివనగర్ వరద ముంపుకు గురికాకుండా రూ. 43 కోట్లతో అండర్ గ్రౌండ్ డక్ట్ నిర్మాణం చేసినట్లు చెప్పారు. ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఇంటింటికీ నల్లా, కరెంట్, కమ్యూనిటీ భవనాలు, రోడ్లు, డ్రైనేజీలు, కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించామన్నారు. కల్యాణాలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్, కంటి వెలుగు, రైతుబంధు వంటి ఎన్నో పథకాలను అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. బీఆర్‌ఎస్ మరోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్లు పెరుగనున్నట్లు చెప్పారు. అలాగే, అర్హులైన మహిళలకు నెలకు రూ.3 వేలు, రూ. 400కు గ్యాస్, సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 15 లక్షలకు లిమిట్ పెంచనున్నట్లు చెప్పారు. రైతుబంధు రూ. 16 వేలు, ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తారన్నారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో హర్షం సురేశ్, గుండు అనిల్, సాయినూతన్, రాహుల్, సాయిజయప్రకాశ్, అశోక్, అభిషేక్, శ్రీనివాస్, నరేశ్, వంశీ, రాజు, శ్రీకాంత్, కార్తీక్, వినీత్, శ్రీకాంత్, క్రాంతి, గణేశ్, రాకేశ్, శివ, పవన్, చందు, ప్రణీత్, పరమేశ్, శరత్‌తోపాటు సుమారు 300 వందల కుటుంబాలు పార్టీలో చేరాయి. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు కానుగంటి స్వామి, నాయకులు మేరుగు అశోక్, గడ్డ రవి, మాజీ కార్పొరేటర్ కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేకు హనుమాన్‌కాలనీ వాసుల మద్దతు**

ఖిలావరంగల్ పడమరకోట హనుమాన్‌వీధి ప్రజలు నన్నపునేనికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని ముక్తకంఠంతో నినదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 38వ డివిజన్ అభివృద్ధికి రూ. 60 కోట్ల నిధులు కేటాయించి, అన్ని కులాలకు కమ్యూనిటీ భవనాలు నిర్మించామన్నారు. ఎక్కడైనా అసంపూర్తిగా పనులు ఉంటే ఎన్నికల తర్వాత పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బైరబోయిన ఉమ, మాజీ కార్పొరేటర్ దామోదర్‌యాదవ్, నాయకులు రాజబోయిన యాకయ్య, సోమేశ్వర్, రావుల రాజేశ్, బొల్లం కార్తీక్, కాసుల ప్రతాప్, అశోక్, మెరిపెల్లి రాజు, సారంగపాణి, నలిగంటి ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు.

**యువత బీఆర్‌ఎస్ వైపే..**

గిర్మాజీపేట: రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పాలనకు ఆకర్షితులైన యువత బీఆర్‌ఎస్ వైపే ఉందని ఆ పార్టీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు రామ సందీప్ ఆధ్వర్యంలో మంగళవారం 34వ డివిజన్‌కు చెందిన గుంటుక రాజేశ్, సోము, సాయి, సన్ని, మహితోపాటు మరో 60 మంది యువకులు,, 39వ డివిజన్‌కు చెందిన అన్నపూర్ణ లారీ ట్రాన్స్‌పోర్ట్ కాంప్లెక్స్ లక్ష్మీనగర్ హమాలీ యూనియన్ నాయకుడు శంకర్, కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్ దామెర సర్వేశ్, గోవింద్‌భాస్కర్‌కు శివనగర్‌లోని క్యాంపు కార్యాలయ ఆవరణలో నన్నపునేని గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ గెలుపు కోసం ఇంటింటికి వెళ్లి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతామన్నారు. వచ్చే ఎన్నికల్లో నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు భాగస్వాములం అవుతామన్నారు.



గిర్మాజీపేట: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేందర్

**మైనార్టీలకు సీఎం కేసీఆర్ అండ**

కరీమాబాద్: మైనార్టీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ఫోర్టురోడ్డులో మైనార్టీ నాయకులతో సోమవారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నన్నపునేని మాట్లాడుతూ బీఆర్‌ఎస్ మైనార్టీలకు సముచిత స్థానం కల్పిస్తున్నదన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అవకాశాలు కల్పిస్తామన్నారు. తూర్పు నియోజకవర్గంలోని ఈద్గా, మసీదు, ఖబ్రస్థాన్లను అభివృద్ధి చేశామన్నారు. కోట్లాది రూపాయల నిధులతో తూర్పును ఎంతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. సమావేశంలో కార్పొరేటర్ పుర్ఖాన్, మసూద్, ఎంఏ జబ్బార్, మున్నా, ముస్లిం పెద్దలు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**వీధి వ్యాపారులకు లైసెన్స్ ఇప్పిస్తా..**

గిర్మాజీపేట: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వీధి వ్యాపారులకు రూ. 50 కోట్లతో దుకాణాలు ఏర్పాటు చేసి, లైసెన్స్ ఇప్పించే జిమ్మేదారి తనదేనని ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ హామీ ఇచ్చారు. మంగళవారం సాయంత్రం రాజశ్రీగార్డెన్‌లో నియోజకవర్గ వీధి వ్యాపారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను రాజకీయాల్లో వచ్చిందే పేదరిక నిర్మూలన కోసమన్నారు. నియోజకవర్గ ప్రజలే తనకు పెద్ద ఆస్తి అని, మీ వ్యాపార అడ్డా ఎక్కడ ఉంటే అక్కడే వ్యాపారం చేసుకునేలా తాను కృషి చేస్తానన్నారు. ఎన్నికల తర్వాత ఖాళీ స్థలాలు ఉన్న వారికి గృహలక్ష్మి, నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందిస్తానన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఈగ మల్లేశం, కార్పొరేటర్లు, జెడ్‌ఆర్సీ మెంబర్ చింతాకుల సునీల్, వీధివ్యాపారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్, జిల్లా అధ్యక్షుడు షేక్ ఫక్రుద్దీన్, స్వామి, రఫీ, అబీబ్, యాకూబ్, నాయకులు పాల్గొన్నారు.

# జోరుగా ప్రచారం

- ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వివరిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు
- కేసీఆర్ మ్యానిఫెస్టోపై ప్రజలకు అవగాహన
- మరోసారి నన్నపునేనికి అవకాశం ఇవ్వాలని ఓట్ల అభ్యర్థన



కరీమాబాద్: 32వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ పల్లం పద్మ, బీఆర్‌ఎస్ నాయకులు

కరీమాబాద్/గిర్మాజీపేట, నవంబర్ 14: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి తెలంగాణ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. కేసీఆర్ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్తూ కారు గుర్తుకు ఓట్లు వేసి మరోసారి నన్నపునేని నరేందర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతున్నారు. ఇందులో భాగంగా నన్నపునేని గెలుపు కోరుతూ మంగళవారం 32వ డివిజన్‌లో కార్పొరేటర్ పల్లం పద్మ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పల్లం రవి, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, నాయకులు నాగపురి సంజయ్ బాబు, వెలిదె శివమూర్తి, పరదేశి రాజేశ్, కొండ రాజు, మాటేటి శ్యామ్ పాల్గొన్నారు. అలాగే, 41వ డివిజన్‌లో కార్పొరేటర్ పోశాల పద్మ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి రాష్ట్రంలో బీఆర్‌ఎస్ సర్కారు చేసిన అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పోశాల స్వామి, కలకోట్ల రమేశ్, ఈదుల భిక్షపతి పాల్గొన్నారు. నన్నపునేని గెలుపు కోసం 25, 26, 28, 33వ డివిజన్‌లో బీఆర్‌ఎస్ నాయకులు బస్వరాజు శ్రీమాన్, ముష్కమల్ల సుధాకర్, కార్పొరేటర్లు బాలిన సురేశ్, గందె కల్పన ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమికి రమేశ్‌బాబు, కొలిపాక శ్రీనాథ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌తోనే మరింత అభివృద్ధి**

వరంగల్‌చౌరస్తా: బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తున్నదని జిల్లా మైనార్టీ నాయకుడు మసూద్ అన్నారు. 36వ డివిజన్ పరిధిలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను ప్రతి గడపకూ తెలియజేయాలని సూచించారు. అనంతరం డివిజన్‌లోని బూత్ కమిటీ సభ్యులు ఆయా బూత్ పరిధిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును ఓటర్లకు వివరించారు. ఈ నెల 30న కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి నన్నపునేని నరేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు వేల్పుగొండ యాకయ్య, గడల రమేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గడపగడపకూ ప్రచారం..**

పోచమ్మమైదాన్: వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా నన్నపునేని నరేందర్ విజయం కోసం పలు డివిజన్లలో విస్తృత ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకులు, మహిళలు 21వ డివిజన్ తిలక్‌రోడ్డు, మోమిన్‌పురలో ఇంటింటికీ వెళ్లి బొట్టు పెడుతూ, కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముష్కె ప్రమీలదేవి, తూడి రవీందర్, గొలెన రవి, భాగ్యలక్ష్మి, స్వరూప, పుష్ప, కొత్తూరు సంపత్, రజిత, కవిత, సునీత పాల్గొన్నారు. 22వ డివిజన్‌లో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, డివిజన్ ఇన్‌చార్జి మావురపు విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో కంచర్ల శివ, మైస మొగిలి, అంబాల మహేశ్, పంగ దయానంద్, సింగారం శ్రీధర్ పాల్గొన్నారు. 23వ డివిజన్‌లో ఇన్‌చార్జి యెలుగం లీలావతీ సత్యనారాయణ ఆధ్వర్యంలో నన్నపునేని నరేందర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కొత్తవాడలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో వేల్పుల సునీత, కొత్తపల్లి వినయ్, దాసరి శ్రీనివాస్, వేల్పుల ప్రసన్న, బయ్య సాంబ, రాజు, సంజీవ్ పాల్గొన్నారు. 24వ డివిజన్‌లో కార్పొరేటర్ ఆకుతోట తేజస్వీ శిరీష్ ఆధ్వర్యంలో ఎల్లంబజార్, గరిమెళ్లవారి వీధి, బట్టలబజార్, పిన్నవారి వీధిలో ప్రచారం చేశారు. 12వ డివిజన్‌లో కార్పొరేటర్ కావటి కవిత, డివిజన్ ఇన్‌చార్జి యెలుగం శ్రీనివాస్, 13వ డివిజన్‌లో కార్పొరేటర్ సురేశ్‌కుమార్ జోషి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.



పోచమ్మమైదాన్: 22వ డివిజన్‌లో కరపత్రాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న రాజేశ్‌కుమార్

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల సమగ్ర సమాచారం సేకరించాలి

**కేంద్ర ఎన్నికల పోలీసు పరిశీలకుడు రాజేశ్‌కుమార్**

ఖిలావరంగల్, నవంబర్ 14: సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల సమగ్ర సమాచారాన్ని సేకరించాలని కేంద్ర ఎన్నికల పోలీసు పరిశీలకుడు రాజేశ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఆయన సందర్శించారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచనలు చేశారు. కొత్తవాడలోని ఏకశిల స్కూల్, తుమ్మలకుంటలోని ప్రగతి స్కూల్, మండిబజార్‌లోని కిడ్డీ స్కూల్, సుఫా స్కూల్, ఎల్లం బజార్‌లోని పూర్ణోదయ స్కూల్, ఖిలావరంగల్‌లోని ఆరెల్లి బుచ్చయ్య పాఠశాల, పెరుకవాడలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నేర చరిత్ర ఉన్న వ్యక్తులతోపాటు రౌడీషీటర్ల సమాచారం సేకరించాలన్నారు. గుడుంబా, మద్యంతోపాటు వివిధ మత్తు పదార్థాల ప్రభావం ఏ మేరకు ఉందో కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. అదనపు బలగాల మోహరింపుపై ప్రత్యేక కార్యాచరణ ఉండాలని సూచించారు. లైవ్ వెబ్‌కాస్టింగ్ జరగాలన్నారు. కార్యక్రమంలో వరంగల్ ఏసీపీ కిషన్, సీఐలు వెంకటేశ్వర్లు, సురేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**తూర్పులో నామినేషన్ల ఉపసంహరణ నిల్**

వరంగల్, నవంబర్ 14: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మంగళవారం ఎవరూ నామినేషన్లను ఉపసంహరించుకోలేదని టర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. 37 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, 31 ఆమోదం పొందినట్లు తెలిపారు. బుధవారం సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉందని పేర్కొన్నారు.